VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com
EDUCATION IN AUSTRALIA AAERI MEMBER QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక


సంపుటి: 3 సంచిక: 321, పేజీలు - 08

బుధవారం, మార్చి 6, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

# నాన్‌స్టాప్ వలసలు
# దొరకని అభ్యర్థులు




## ఈ గడ్డు పరిస్థితిని బీఆర్ఎస్ ఎలా అధిగమిస్తుంది.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. బీఆర్ఎస్‌లో కింది స్థాయి నేతల నుంచి ఎంపీ టిక్కెట్ పొందగలిగే స్థాయి నేతల వరకూ రాత్రికి రాత్రే జంప్ చేస్తున్నారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించిన సీనియర్ నేతల్లో చాలామంది ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరిపోగా, కాంగ్రెస్‌లో టికెట్ రాదనుకున్న మరికొందరు బీజేపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల కసరత్తును దాదాపుగా పూర్తి చేశాయి. కానీ బీఆర్ఎస్ మాత్రం ఒక వేళ టిక్కెట్ ఇస్తే ఉంటారా వెళ్లిపోతారా అన్న సందిగ్ధంలో పడింది.

### బీఆర్ఎస్‌ను ఆందోళన పరుస్తున్న తాజా పరిణామాలు

ప్రస్తుతం తెలంగాణలోని రాజకీయ పరిమామాలు బీఆర్ఎస్ పార్టీని కలవర పెడుతున్నాయి. నిన్నటి దాకా తన దర్శనం కోసం పడిగాపులు కాసిన నేతలంతా ఇప్పుడు వేరే పార్టీలో చేరిపోవటం, గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా దిక్కులు చూడటంతో కేసీఆర్ దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయారు. మరీ ముఖ్యంగా గత ఎన్నికల్లో హైదరబాద్ పరిధిలోని దాదాపు అన్ని సీట్లు గెలుచుకుని ఆధిక్యాన్ని ప్రదర్శించిన ఆ పార్టీకి నేడు లోక్‌సభ అభ్యర్థులు కరువవయ్యారు. అధికారంలో ఉండగా అన్నీ తానై వ్యవహరించిన కుమారుడు కేటీఆర్ విపక్షంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పార్టీని కాపాడుకోలేకపోవటం, హరీష్ రావు సైతం కేవలం తన జిల్లా రాజకీయాలకే పరిమితం కావటంతో కేసీఆర్ మళ్లీ రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. లోక్‌సభ సీట్ల విషయానికొస్తే ఎంపీగా పోటీచేయాలంటే వంద కోట్లైనా ఖర్చు పెట్టక తప్పని పరిస్థితి ఉంది. దీంతో దీనికోసం పోటీపడే వ్యాపారవేత్తలు, సంపన్నులు తమ ప్రయోజనాలు నెరవేరాలని కోరుకోవటం సహజమే. అయితే పార్టీ ఓటమితో పాత నేతలెవరూ ఇప్పుడు ఎంపీ సీటు మాకొద్దంటే మాకొద్దని దూరంగా ఉంటున్నారు. గతంలో కేసీఆర్‌తో రాసుకుపూసుకు తిరిగి, పోటీకి ఉవ్విళ్లూరిన కొందరు సంపన్నులు సైతం మొహం చాటేయటం ఆ పార్టీని కలవరపరుస్తోంది.

### అత్యంత కీలకంగా మారిన లోక్‌సభ ఎన్నికలు

రాష్ట్రంలో అధికారం పోయిన సిట్టింగ్ సీట్లను నిలుపుకునేందుకు తంటాలు పడాల్సి వస్తోంది. సిట్టింగ్‌లలో ముగ్గురు వేరే పార్టీలోకి వెళ్లిపోయారు. వీరిలో నాగర్ కర్నూల్ ఎంపీ రాములు కుమారుడు భరత్‌కు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌కి బీజేపీ సీటు కూడా ఇచ్చేసింది. పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి పోటీ చేయలేనని చెప్పారన్న ప్రచారం జరుగుతోంది. మహబూబ్ నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి పూర్తిగా సైలెంట్ అయ్యారు. ఆయన బంధువులు కాంగ్రెస్ లో చేరిపోయారు. సిట్టింగ్ ఎంపీలే కాదు ఎంపీ స్థానానికి పోటీ చేసే స్థాయి ఉన్న నేతలు కూడా పార్టీ వీడిపోతున్నారు. హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సికింద్రాబాద్ సీటులో బొంతు శ్రీదేవి కాంగ్రెస్ నుంచి నిలిచే అవకాశముందనే వార్తలూ వినిపిస్తున్నాయి. మరోవైపు చెవెళ్ల పార్లమెంటు బరిలో ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి మహేందర్ రెడ్డి నిలిచేందుకు సిద్ధమవుతున్నారు.

### ఈ ఎన్నికల్లో మజ్లిస్ సహకారం కాంగ్రెస్ పార్టీకే

అధికారంలో ఉన్నంత కాలం కేసీఆర్ ను పొగుడుతూ రాజకీయం చేసిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ సొంత

6లో ▶

## బెంగాల్‌లో రాష్ట్రపతి
# పాలన విధించండి

### - రాష్ట్రపతికి జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ విజ్ఞప్తి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రపతి ద్రౌపది ముర్మును జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖా శర్మ మంగళవారం కలిశారు. పశ్చిమ బెంగాల్‌లో హింసాత్మక ఘటనలు చాలా చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. తాజాగా వెలుగులోకి వచ్చిన సందేశ్‌కాలి హింసను వివరించారు. ఈ నేపథ్యంలోనే పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని ఆమె రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. నేషనల్ కమిషన్ ఫర్ విమెన్‌తో పాటు నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్, నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ వంటి పలు జాతీయ కమిషన్లు రాష్ట్రపతిని కలిశాయి. టీఎంసీ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని విజ్ఞప్తి చేశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మాట్లాడిన తర్వాత రేఖా శర్మ మీడియా ముందుకు వచ్చారు. ఇప్పటికీ సందేశ్‌కాలిలో దారుణ పరిస్థితులే ఉన్నాయని ఆమె తెలిపారు. 'సందేశ్‌కాలి ఏదో ఒక చోట జరిగిన ఘటన కాదు. ఇదొక్కటే కాదు బెంగాల్‌లో అనేక చోట్ల ఇలాంటి హింసాత్మక ఘటనలు జరిగాయి. వాటిపై రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. అందుకే పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఎన్‌సీడబ్ల్యూ కోరింది' అని ఆమె తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని ఈ ఘటన తన దృష్టికి వచ్చిందని రాష్ట్రపతి తెలిపారని రేఖా శర్మ వివరించారు. అక్కడి పరిస్థితులను తాను దగ్గరగా పరిశీలిస్తున్నట్టు చెప్పారని పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాల కోసం
# ప్రధానికి విజ్ఞప్తి

### - బేగంపేట ఎయిర్‌పోర్టులో ప్రధానితో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన ముగిసింది. ఈ రెండు రోజుల్లో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రధాన మంత్రి పర్యటన ముగించుకుని తిరిగి ఢిల్లీకి వెళున్న క్రమంలో ప్రధాన మంత్రి మోడీకి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, సీఎం రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రధానికి పలు అంశాలతో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో ఎన్టీపీసీ మిగిలిన 2400 మెగావాట్ల ఉత్పత్తికి కేంద్రం సహకరించాలని కోరారు. రాష్ట్రం నుంచి అన్ని సహకారాలు అందిస్తామని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ నేత, ఎంపీ రాములు సైతం వారి వెంట ఉన్నారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు, అనుమతులు, నిధులపై విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించాలని మొత్తం 11 అంశాలపై ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన రిక్వెస్ట్ చేశారు.

1. ఎన్టీపీసీలో 4000 మెగావాట్ల విద్యుత్తు

6లో ▶

# వైజాగ్‌లోనే సీఎంగా ప్రమాణ స్వీకారం

### - విజన్ విశాఖ సదస్సులో జగన్ కీలక వ్యాఖ్యలు



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** విజన్ విశాఖ సదస్సులో సీఎం జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వైజాగ్ నుంచే పాలన చేపడతామన్నారు. మళ్లీ గెచిన తర్వాత వైజాగ్‌లోనే ప్రమాణ స్వీకారం చేస్తానని అదే తన కమిట్‌మెంట్ అంటూ కామెంట్ చేశారు. విశాఖలో విజన్ విశాఖ సదస్సు ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ మోహన్ రెడ్డి. ఓ ప్రైవేటు హెూటల్‌లో రెండు రోజుల పాటు కార్యక్రమం జరగనుంది.

6లో ▶

# 50 ఏళ్లకే పెన్షన్

## మంగళగిరిలో బీసీ డిక్లరేషన్ సభ

- బీసీలను ఆర్థికంగా ఎదిగేలా చేయడమే లక్ష్యం - రక్షణ చట్టం, రిజర్వేషన్ల పెంపు, సబ్ ప్లాన్
- బీసీల్ని దెబ్బకొట్టిన జగన్ - టీడీపీ జనసేన ప్రభుత్వంలో ఏటా రూ. 15వేల కోట్లు
- డిక్లరేషన్ అమలుకు హామీ

మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఏపీలో టీడీపీ-జనసేన తరఫున ఉమ్మడిగా రూపొందించిన బీసీ డిక్లరేషన్ ను చంద్రబాబు ఇవాళ పవన్ కళ్యాణ్ తో కలిసి మంగళగిరి జయహెూ బీసీ సభలో విడుదల చేశారు. ఇందులో ఇరు పార్టీలు అధికారంలోకి వస్తే బీసీలకు అమలు చేసే హామీల్ని పొందుపరిచారు. ఇందులో బీసీలకు ప్రత్యేక సబ్ ప్లాన్ అమలు, దాడుల నుంచి రక్షణ కల్పించేలా చట్టం వంటి పలు హామీలు ఉన్నాయి. బీసీ డిక్లరేషన్ ను ఇంటింటికీ తీసుకెళ్తామని చంద్రబాబు తెలిపారు. మంగళగిరిలో జయహెూ బీసీ బహిరంగసభలో

6లో ▶



# కొత్త పొత్తు పొడిచింది

### - బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు ఖరారు - త్వరలోనే సీట్ల పంపకాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్, బీఎస్పీ పొత్త ఖరారైంది. మంగళవారం ఉదయాన్నే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయినారు. అయితే ఈ భేటీలో రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు లోక్ సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీల అధ్యక్షులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇరు పార్టీల పొత్తు ఖరారైంది. కాగా త్వరలోనే ఇరు పార్టీల విధి విధానాలు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్‌తో భేటీ అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ పొత్తు విషయంపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణను కాపాడేందుకే ఈ పొత్తు పెట్టుకున్నట్టు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

6లో ▶

## గొర్రెల, చేపల పంపిణి
# పథకాలపై విచారణ

### - పశు సంవర్ధక శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

- విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కు బాధ్యతలు
- ప్రాథమిక నివేదిక ఆధారంగా ఏసీబీకి ఇవ్వాలని ఆదేశాలు
- ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ప్రోత్సాహకం చెల్లింపు
- వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నియామకాలకు వెయిటేజ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత ప్రభుత్వ హయాంలో జరిగిన చేపలు, గొర్రెల పంపిణీపై విజిలెన్స్ విచారణ జరపాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదేశించారు. ఆ రెండు పథకాలు ప్రారంభమైనప్పటి నుంచి జరిగిన లావాదేవీలన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని విజిలెన్స్విభాగానికి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమికంగా తేలిన అంశాలను ఏసీబీతో పంచుకోవాలన్నారు సీఎం రేవంత్రెడ్డి. రాష్ట్ర సచివాలయంలో పశు సంవర్ధక, పాడి, మత్స్య శాఖలపై మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సమీక్ష నిర్వహించారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలు, ఇటీవల ఈ పథకంలో జరిగిన భారీ అవినీతిని కాగ్ తమ నివేదికలో వేలెత్తి చూపిన విషయాన్ని

6లో ▶

## అవినీతి పరులను వదిలి పెట్టే ప్రశ్నే లేదు

### - ప్రధాని మోదీ వార్నింగ్



సంగారెడ్డి (ప్రశ్న న్యూస్) మోదీ గ్యారంటీ అంటే అమలయ్యే గ్యారంటీ అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా పటేల్‌గూడలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బహిరంగ మోడీ ఏమైనా చెబితే చేసి చూపిస్తాడని, ఆర్టికల్ 370 రద్దు చేసి మాట నిలబెట్టుకున్నట్లు తెలిపారు. ఆర్టికల్ 370పై సినిమా కూడా రూపొందిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అవినీతిని

6లో ▶



## మార్చి 7న కాంగ్రెస్ అభ్యర్థుల
# జాబితా

### - 3 నెలల పాలనే లోక్‌సభ ఎన్నికలకు రిఫరెండం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇదివరకే స్క్రీనింగ్ కమిటీకి లిస్టు పంపామని, మార్చి 7న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొందరు ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని తన 3 నెలల పాలనే, లోక్‌సభ ఎన్నికల కు రెఫరెండం అని రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి తాను కుటుంబ

6లో ▶

# రేవంత్ సహా అందరూ చేతకాని వెధవలే

## - నా వెంట్రుక కూడా పీకలేరు



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. అధికార ప్రతిపక్ష నేతల మధ్య మాటలు పదునెక్కుతున్నాయి. ఘాటైన వ్యాఖ్యలతో ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండగా కేటీఆర్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే సిరిసిల్లలో ఉన్న కేకే మహేందర్ రెడ్డి వరకు అందరూ దగుల్బాజీలు, సన్నాసులు, చేతకాని వెధవలే అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంటరీ సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో మంజూరైన రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మంజూరైన రోడ్డును రద్దు చేయటం కాదు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలని హితవు పలికారు. దుబ్బాక నుంచి ముస్తాబాద్ వరకు తాను రెండు లేన్ల రోడ్డు మంజూరు చేశానని గుర్తుచేసిన కేసీఆర్ చేతనైతే ఆ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా మార్చి ప్రజల మనసును గెలుచుకోవాలని సూచించారు. తన మీద కోపంతో సిరిసిల్ల నేతన్నల కొంప ముంచే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారని ఆరోపించారు కేటీఆర్. ఇక కేసీఆర్ మీద కోపంతో చిల్లర రాజకీయం కోసం కాళేశ్వరం ప్రాజెక్టు వృథా అని ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వానాకాలం వరకు నానబెట్టి ప్రాజెక్టు కొట్టుకుపోయేటట్టు చేయాలని, రైతులకు నీళ్లు ఇవ్వొద్దని, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం దివాళాకోరు, దగుల్బాజీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. ఈ మాటలకు తనపై కేసు పెట్టుకుంటే పెట్టుకోని అని తన వెంట్రుక కూడా పీకలేరంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు కేటీఆర్. కేసులకు, జైళ్లకు భయపడేది లేదని నిత్యం ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# మంథని పట్టణానికి శాపంగా మారిన డంపింగ్ యార్డ్





**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలోని చెత్తాచెదారము తో ఆ మార్గం గుండా వెళ్ళ ప్రయాణికులకు సమీపంలో ఉన్న మాతా శిశు ఆస్పటల్ రోగులకు సిబ్బందికి శ్వాసకోస ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తాచెదారం ఎదురుగా వేయడం వలన హాస్పిటల్లో ఉన్న తల్లి పిల్లలకు ఇబ్బందులతోపాటు విపరీతమైన దోమల వలన రోగాల బారిన పడుతున్నారు అంతేకాకుండా రహదారిని అనుకోని ఉండడం వలన వచ్చిపోయే ప్రయాణికులకు చెత్తాచెదారం కళ్ళలో పడి, మున్సిపల్ సిబ్బంది చెత్తను కాల్చే సమయంలో దట్టమైన పొగ వ్యాపించి రహదారి కనిపియ్యకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. డంపింగ్ యార్డ్ వలన మంథని పట్టణం పరిసర ప్రాంతాలు తీవ్ర కాలుష్యం తోటి ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు ఈ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు ప్రయాణికులకు హాస్పటల్ పేషెంట్లకు తీవ్ర ఇబ్బంది జరుగుతున్నది దీనిపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ను వేరే చోటికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు

# బీజేపీ-కాంగ్రెస్ ఎప్పటికీ ఒక్కటి కాదు

## - బీఆర్ఎస్ విమర్శలకు కిషన్ రెడ్డి కౌంటర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్-బీజేపీ ఒక్కటేనంటూ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అని బహిరంగ సభలో అన్నంత మాత్రాన బీజేపీ-కాంగ్రెస్ ఒక్కటవుతాయా? అని ప్రశ్నించారు. మోదీని పెద్దన్న అని రేవంత్ ఎందుకు అన్నారో రేవంత్ రెడ్డే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై తాము విపక్షాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశమని అన్నారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన సక్సెస్ అయిందని, బహిరంగ సభలకు జనాలు భారీగా తరలివచ్చారని అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంకు వచ్చిన కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కోసం ఎల్ఈడీ క్యాంపెయిన్ రథాలను ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ఇంకా అమలు చేయలేదని, హామీలన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయని విమర్శించారు.

### త్వరలోనే ఆందోళన కార్యక్రమాలు

త్వరలో ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని ప్రశ్నించే కార్యక్రమాలు చేపడతామని కిషన్ రెడ్డి తెలిపారు. రూ.2 లక్షల రుణమాఫీ, రూ.4 వేల పింఛన్ లాంటి హామీలపై రేవంత్ సర్కార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలు ఎప్పుడు అమలు చేస్తారనే దానిపై ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని కోరారు. అటు పార్లమెంట్ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో రూపకల్పన కోసం బుధవారం నుంచి సలహాలు స్వీకరిస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మేనిఫెస్టో ఉంటుందని స్పష్టం చేశారు. గత పదేళ్లల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. కాంగ్రెస్-బీజేపీ ఎప్పటికీ ఒక్కటి కాదని, అలాంటి తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు.

### కాంగ్రెస్ పాలనపై ప్రజలకు క్లారిటీ వచ్చింది

'పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను గెలుచుకునే ప్రయత్నాలు చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కూడా ప్రజలకు క్లారిటీ వచ్చింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ ప్రకటనలకే పరిమితమయ్యాయి. అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేక తలలు పట్టుకుంటున్నారు. తెలంగాణలో కేంద్రం రూ.10 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. బీజేపీ వచ్చిన పదేళ్లలో రాష్ట్రంలో జాతీయరహదారులు రెండు రెట్లు పెరిగాయి. పదేళ్లలో మరో 2500 కిలోమీటర్ల మేర హైవేల నిర్మాణం జరిగింది. కొత్త రైలు మార్గాలు, విద్యుద్దీకరణ, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ జరిగింది. రాష్ట్రంలో 40 రైల్వేస్టేషన్ల ఆధునీకరణ పనులు కేంద్రం చేపట్టింది. ఇప్పటికే మూడు వందే భారత్ రైళ్లు, ఎన్టీపీసీ థర్మల్ ప్లాంట్ మంజూరు చేసింది' అని కిషన్ రెడ్డి తెలిపారు.

### మూడు పార్టీలు తెలంగాణను దోచుకున్నాయి

తెలంగాణకు కేంద్రం ఏమీ ఇవ్వట్లేదని ఆరోపిస్తున్నారని, అది సరికాదని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ స్థానంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, మార్పు వస్తుందనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని అభిప్రాయపడ్డారు. అయితే తెలంగాణలో ఏ రకమైన మార్పు కనిపించట్లేదన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోపిడీ చేసిందని, కాంగ్రెస్ నేతలు రాహుల్ ట్యాక్స్ పేరుతో వసూళ్లు చేపట్టారని ఆరోపించారు. ఎంపీ ఎన్నికల కోసం బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద వసూళ్లు చేస్తున్నారని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల డీఎన్ఏ ఒక్కటేనన్నారు. ఈ రెండు పార్టీలకు ఎంఐఎం జత కలిసిందని, మూడు పార్టీలు తెలంగాణ ప్రజలను దోచుకున్నామని విమర్శించారు.

# జగన్ పాపాలు పండే రోజులు దగ్గరకొచ్చాయి తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్

## - పాశం సునీల్ సమక్షంలో వైసిపి నుండి 50 కుటుంబాలు తేదేపా లో చేరిక



**గూడూరు (ప్రశ్న న్యూస్)** ఒక్క ఛాన్స్ అంటూఅధికారంలోకొచ్చి అవినీతి, అక్రమాల్లో ప్రజల్ని నిలువునా ముంచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాపాలు పండే రోజులు దగ్గర పడ్డాయని గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు మండలం మండలం లింగవరం పంచాయతీ పల్లెవానిదిబ్బ గ్రామం - యల్లసిరి కోటయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాల వైసిపి వారిని,నియోజకవర్గం పరిశీలకులు ఎస్ కె.కరిముల్లా తో కలసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి తేదేపా గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నుంచి ప్రజలను కాపాడుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని, తనకున్న అనుభవం మొత్తం ఉపయోగించి నారా చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టో తయారు చేశారని అన్నారు.సంక్షేమం అభివృద్ధి రెండు అమలైతేనే ఆర్థిక వ్యవస్థ బలపడి పేదరిక నిర్మూలన జరుగుతుందని, రెండిటినీ కేవలం నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అమలు చేయగలరని కొనియాడారు.రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమితో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రం లో వైసిపి ప్రభుత్వం సైకో సీఎం జగన్ మోహన్ నుండి తుడిచిపెట్టుకు పోయేలా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నిమెజార్టీ తో గెలిపించుకుంటామని గూడూరు నియోజకవర్గాన్నిఅభివృద్ధి పథంలో నడిపించుకుంటామని ఆయన తెలిపారు.రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. అవినీతి అక్రమాలతో నిండిపోయిన అసమర్థ, అహంకార వైసిపి పాలనతో విసిగిపోయిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనెం శివకుమార్,కాల్తిరెడ్డి నరేష్,నాసిన శేఖర్,కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం,అల్లివాక శ్రీనివాసులు,కాల్తిరెడ్డి సూర్య,నాసిన రవిచంద్ర,నాసిన చిన్న కృష్ణ,నాసిన చరణ్ కుమార్,నాసిన చైతన్య,కాల్తిరెడ్డి మునీంద్ర,కాల్తిరెడ్డి వెంకటేశ్వర్లు తదితరులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, సన్నారెడ్డి వెంకటరమణ రెడ్డి,బిల్లు చెంచురామయ్య,ప్రవీణ్ రెడ్డి,మూగ శంకరయ్య,మునిశేఖర్ గౌడ్, నెలటూరు చిరంజీవి,గుండాల శ్రీనివాసులు,మేకల కుమార్, జాకీర్, మహిళలు గుండాల లీలావతి, నెలటూరు సుప్రజ మండల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి

## - మరో ఛాన్సిచ్చిన కేసీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహబూబ్ నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని ఖరారు చేశారు. ఈ మేరకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటన చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో తెలంగాణ భవన్ లో కేసీఆర్ సమావేశం అయ్యారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ సీట్లలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేశారు. సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డికి మహబూబ్ నగర్ లోక్ సభ స్థానం నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ మరోసారి అవకాశం ఇచ్చారు. 2019 మే నెలలో జరిగిన 17వ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన మన్నె శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీగా విజయం సాధించారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డి.కె అరుణపై 56,404 ఓట్ల మెజారిటీతో శ్రీనివాస్ రెడ్డి గెలుపొందారని తెలిసిందే.

### స్పష్టత రాని నాగర్ కర్నూల్ స్థానం.?

నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానంపై బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అయితే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిపై పార్టీ ముఖ్య నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

కష్టకాలంలో పార్టీ నుంచి వెళ్తున్నవారిని మళ్లీ చేర్చుకోవద్దని గులాబీ బాస్ ను నేతలు కోరారు. అయితే పార్టీని వదిలి వెళ్తున్న వారిని మళ్లీ తీసుకునే ప్రసక్తి లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీతో కలిసి పని చేయాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మంగళవారం మధ్యాహ్నం సమావేశం అయ్యారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు ఉంటుందని ఇరువురు నేతలు స్పష్టం చేశారు. అయితే బీఎస్పీకి ఎన్ని సీట్లు కేటాయిస్తారన్న దానిపై బుధవారం చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేసీఆర్ మీడియాకు తెలిపారు. అయితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎస్సీ రిజర్వుడ్ అయిన నాగర్ కర్నూల్ నుంచే బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతోంది.

# సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టో

## - రాష్ట్ర ప్రజలకు రక్షణ కవచం
## - తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్
## - బాబు షూరిటీ - భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా



**గూడూరు ( ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ తో సూపర్ సిక్స్ పథకాల మినీ మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు రక్షణ కవచమని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం చిల్లకూరు మండలం లింగవరం పంచాయతీ పల్లెవానిదిబ్బ గ్రామం నందు ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. సంక్షేమం ముసుగులో ఆ పార్టీ నాయకులు దొరికినంత దోచుకున్నారన్నారు. మరో ఛాన్స్ అంటూ మళ్ళీ ప్రజల ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు.ఒక్క ఛాన్స్ అని ముఖ్యమంత్రి అందరి భవితను అంధకారంలోకి నెట్టేశారని, రాజధాని లేని రాష్ట్రంగా చేశారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, అమరావతి రాజధానిగా ఉండాలన్న చంద్రన్న రావాలని,తెలుపుతూ చంద్రబాబు నాయుడు గారి సూపర్ 6 పథకాలను నియోజకవర్గం పరిశీలకులు కరిముల్లా తో కలసి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, సన్నారెడ్డి వెంకటరమణ రెడ్డి,బిల్లు చెంచురామయ్య,ప్రవీణ్ రెడ్డి,మూగ శంకరయ్య,మునిశేఖర్ గౌడ్, నెలటూరు చిరంజీవి,గుండాల శ్రీనివాసులు,మేకల కుమార్, జాకీర్, మహిళలు గుండాల లీలావతి, నెలటూరు సుప్రజ మండల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణం చేయాలనేదదే బీజేపీ సంకల్పం

## - రవికుమార్ యాదవ్
## - ఈసారి ఎన్నికల్లో బిజెపి 400 సీట్ల మైలురాయిని చేరుకుంటుంది
## - ఆత్మనిర్భర్ భారత్ నుంచి వికసిత్ భారత్ నిర్మాణం చేయాలనేది మా బీజేపీ సంకల్పం
## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు కు బీజేపీ విజయ సంకల్ప సభకు భారీగా తరలి వెళ్ళిన బీజేపీ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా, పఠాన్ చెరువులో నిర్వహించిన విజయ సంకల్ప భారీ సభకు బిజెపి శ్రేణులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పై గ్యారంటీ తోపాటు ఈరోజు 7200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు, అవినీతి,బుజ్జగింపు, బంధుప్రీతిపై నిలువెల్ల మునిగిన ఇండియా కూటమి నాయకులు,బిజెపిని చూసి బెదిరిపోతూ,అసత్య ప్రచారాలు చేస్తు ప్రధాని మోడీ కీ కుటుంబం లేదని మాట్లాడుతున్నారని అన్నారు, దేశ ప్రజల భవిష్యత్తును ఉజ్వలం చేయడం కోసం ప్రతి క్షణం కష్టపడుతున్న మోదీ కి దేశ ప్రజలంతా కుటుంబ సభ్యులేనాన్నరు, ఆత్మనిర్భర్ భారత్ నుంచి వికసిత్ భారత్ నిర్మాణం చేయాలనేది మా బీజేపీ సంకల్పమని, ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు,అందుకే ఈ సారి ఎన్నికల్లో బిజెపి 400 సీట్ల మైలురాయిని చేరుకుంటుందని, దేశ ప్రజలంతా అండగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్,డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు,రామి రెడ్డి,సీనియర్ నాయకులు, యాదగిరి, శివ,సురేష్ ,శ్రీనివాస్ యాదవ్,రాజు యాదవ్ ,కిషన్ జీ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ-29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే



'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ-వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ-29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హేవ్ గాటిట్' అని అరిచాడు.

## హిరోషిమాపై పడిన లిటిల్ బాయ్




సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హేవ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హేవ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?



జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది. విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా





హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?




అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హిరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.

## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి



స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హిరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హిరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హిరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హిరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హిరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హిరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకామురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హిరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'



1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ-29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం



బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయీ తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పి లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ



ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయీ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**

## చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

**- మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశం సంధ్యారాణి**



**గూడూరు (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర అభివృద్ధి, పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశం సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ మాయమాటలు, చేతగాని హామీల తో గద్దె నెక్కిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ఐదేళ్లుగా అభివృద్ధికి నో చుకోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డిని చి త్తుగా ఓడించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నా రు. అమరావతి అభివృద్ధి, పేదల బతుకులు బాగుకోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా, ఈ ప్రాంత అభివృద్ధి కోసం డాక్టర్ పాశం సునీల్ కుమార్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**- గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్**



**గూడూరు (ప్రశ్న న్యూస్)** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు అని గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం గూడూరు రూరల్ పరిధిలోని హైవేలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల వాహనాలను అతివేగంగా నడుపుతారని దీంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామని కేసులు పెట్టి జైలుకు కూడా పంపుతున్నామని చెప్పారు.

## సూళ్లూరుపేట నియోజకవర్గం అబివృద్ధి నెలవల విజయశ్రీ తోనే సాధ్యం

**- మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్**



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థినెలవల విజయశ్రీ తోనే సాధ్యం అని మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం జగన్‌రెడ్డి నియం తృత్వాన్ని భరించలేక వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడు తున్నారని, త్వరలోనే వైసీపీ ఖాళీ కావడం ఖాయమని తెలి పారు. అప్పులకుప్పగా మార్చిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్రప్రజలకు అర్థమైందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిఒక్కరిని మోసం చేసిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా చంద్రబాబు నాయుడు ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థినెలవల విజయశ్రీ గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక వైకాపా ప్రభుత్వం అన్యాయం, అరాచకం, దోపిడీని ఈ నాలుగేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసింది అని చేశారని మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ ఆరోపించారు. రాష్ట్రంలోని 5 కోట్ల ప్రజలు తన ప్రభుత్వాన్ని ఛీకొట్టేలా చేసిన ఘనత కూడా వైకాపా కే దక్కిందని, ఎన్నికలు ఎప్పుడు. వచ్చినా జగన్ మోహన్ రెడ్డికి, అతని దిక్కుమాలిన ప్రభు త్వానికి కర్ర తో కాల్చి వాతపెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.వ. నాలుగు న్నరేళ్ల జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓట్లు వేసి ఇటు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసి, సులూరుపేట నియోజకవర్గానికి నెలవల విజయశ్రీ అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు

## ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన హార్టికల్చర్ ఆఫీసర్



**మంథని( ప్రశ్న న్యూస్)** కల్వచర్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు రాబడి పెంచే సదుద్దేశంతో ఆయిల్ ఫామ్ తోటలు పెట్టుటకు సబ్సిడీ ఇస్తూ, సంబంధిత అధికారుల సలహాలు సూచనలు ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తుంది అందులో భాగంగా ఈరోజు కలవచర్ల గ్రామానికి తోట శంకర్ ఎక్కురమ్మ న్నారా పొలంలో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటలను హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్ తో కలిసి మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్స్ అనిల్ ,ప్రియతం పరిశీలించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ రైతులు ప్రత్యామ్నాయ పంటపై దృష్టి సారించి ప్రభుత్వ ఇస్తున్న సబ్సిడీని వినియోగించుకొని రాబడి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్,రాజు,గోవింద్ తదితరులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్ కి కాంగ్రెస్ వరాల జల్లు మంత్రి పొన్నం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ లో మడ్ ఫోర్డ్ దోభిఘాట్ ఫేజ్ -2 లో మోడర్న్ మెకనైజ్డ్ లాండ్రీ కేంద్రాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య , హైదరాబాద్ కలెక్టర్ అనుధీప్ దురశెట్టి , కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇంచార్జి వెన్నెల గద్దర్,తదితరులు.ధోభిఘాట్ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం మడ్ ఫోర్డ్ దోభిఘాట్ ఫేజ్ -2 లో మోడర్న్ మెకనైజ్డ్ లాండ్రీ యూనిట్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాలి..మనలో మనకు ఐక్యత వచ్చి సంఘా జీవులుగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేసినప్పుడే ప్రభుత్వాలు స్పందిస్తాయి .హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదం పార్టీలో 30 సంవత్సరాలుగా ఉండడం వల్ల మంత్రిని చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి గా పెట్టారు..హైదరాబాద్ కలెక్టర్ రివ్యూ లో దోభిఘట్ మోడరేట్ మక్నైజ్డ్ మిషన్స్ తుప్పు పట్టకుండా సమస్య పరిష్కారం చేయాలని అధికారులకు తెలిపాను..

సమాజంలో కాలానుగుణంగాకుల వృత్తులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మారాలి..బలహీన వర్గాల శాఖ తరుపున 119 మంది ఎమ్మెల్యేలు ,మండలి సభ్యులు ,లోక్ సభ ,రాజ్యసభ సభ్యుల నిధులతో ఒక్కొక్కరు ఒక్కో మండలలో దోభిఘాట్ నిర్మిస్తే రజకుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ప్రకృతి ప్రసాదించిన కల్లు నీ పెద్ద పెద్ద హొటల్ లో అమ్మెలా చేయాలి.నాయి బ్రాహ్మణులకు మంగలి షాపులు.ఇతర కుల వృత్తులు మోడర్న్ గా మారాలని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాలను క్షేత్ర స్థాయిలో మరింత ముందుకు తీసుకుపోవాలి.నాయి బ్రాహ్మణులకు ,రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లు ప్రభుత్వం ఇస్తది ఎవరు కనెక్షన్లు కట్ చేయవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం.ఖజానా ఖాళీ అయింది.ఆ గల్లా నిండలంటే టైం పడుతుంది. 500 రూపాయలకే గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.ఆర్టీసి మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ విషయం గుర్తు చేశారు.బలహీన వర్గాల ఉన్నతికి కుల గణన తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టము.అందరూ ఐక్యంగా ముందుకు పోవాలి..కులవృత్తులకు అధునాతన సాంకేతికతను జోడించి బీసీ కులాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.కంటోన్మెంట్ సిఖ్ విలేజ్ మడ్ ఫోర్డ్ దోభి ఘాట్ లో మోడ్రన్ మెకనైజ్డ్ లాండ్రీ యూనిట్ రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. దోబీ ఘాట్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఐదువందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మారాలని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఎమ్మెల్యే,ఎంపి తో పాటు ప్రభుత్వ నిధులతో మోడ్రన్ మెకనైజ్డ్ లాండ్రీ యూనిట్ లను నియోజకవర్గానికి ఒకటి చొప్పున ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో కులవృత్తులను ప్రోత్సహించి ఉపాధి అవకాశాలను కల్పించి అధునాతన సాంకేతిక విధానాలతో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. బీసీ జనగణన విషయంలో కూడా అసెంబ్లీలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. బీసీలంతా ఐక్యంగా ఉండి వారి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.బొల్లారంలో డైట్ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ ను ప్రారంభించిన బీసీ వెల్ఫేర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ .ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ కలెక్టర్ అనుదిప్ దురశెట్టి ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, డీఈవో , ఇతర అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కామెంట్స్:డైట్ కాలేజీ అకాడమిక్ బ్లాక్ 4 కోట్ల రూపాయలతో నిర్మించుకున్నాం.దేశ పౌరులను ,విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులదేకీలక పాత్ర.ఇది టీచర్ల శిక్షణ నిర్వహణ కేంద్రం.. డైట్ కాలేజీలో బీఈడీ శిక్షణ కూడా ఇచ్చే విధంగా ముందుకుసాగాలి.డైట్ కాలేజీ వేరే ప్రాంతం నుండి ఇక్కడి రావడం వల్ల నేషనల్ కౌన్సిల్ లో రికగ్నేషన్ కోల్పోయింది.

కాలేజీ రికగ్నేషన్ కోల్పోవడం పై కాలేజీ ప్రిన్సిపల్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.రికగ్నేషన్ కోల్పోవడం పై తమ దృష్టికి ఎందుకు తీసుకురాలేదని అధికారులను ప్రశ్నించిన మంత్రి పొన్నం.వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారంకి చొరవ తీసుకుంటానని, అలాగే హామీముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ముందుకు వెళ్తాం.డ్రైనేజీ సమస్య వెంటనే పరిష్కరించాలని కంటోన్మెంట్ అధికారులకు సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి.త్వరలో హైదరాబాద్ నగరంలో వేసవి కాలంలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా అధికారులతో త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేస్తాం.వర్ష కాలంలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా ,ట్రాఫిక్ సమస్య హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కి ఇబ్బందులు రాకుండా కార్యాచరణ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

# వైద్యశాఖ ఉన్నతాధికారులకు 2024 సంవత్సర డైరీల అందజేత








**కోఠి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎచ్-1725) 2024 సంవత్సర డైరీని వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు అందచేసినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రెడ్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం నాడు యూనియన్ కార్యవర్గ సభ్యులు కోఠిలోని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కార్యాలయంలో ప్రజారోగ్యశాఖ కార్యాలయ క్యాంపస్ లో ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్, వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, రాష్ట్ర టీబీ ఆధికారి డాక్టర్ రాజేశం, ఐపియం. సంచాలకులు డాక్టర్ శివలీల, వైద్య విధాన పరిషత్ జెయింట్ సెక్రెటరీ శ్రీదేవి, అసిస్టెంట్ డైరెక్టర్ స్వామి, డియంఈ డిప్యూటీ డైరెక్టర్ శ్రీహరి లను కలిసి యూనియన్ 2024 సంవత్సర డైరీలు అందచేసి సత్కరించారు.

ఆనంతరం హిమాయత్ నగర్ లోని కామ్రెడ్ సత్యనారాయణ భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇటీవల నర్సింగ్ సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందిన యం.ఎన్.జే క్యాంసర్ హాస్పిటల్ టీ.జీ.యం.ఈ.యు బ్రాంచ్ ప్రెసిడెంట్ సునీతను గా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు వేణుకుమార్, శాంత్ కుమార్, వీరేష్ బాబు, జగన్మోహన్ రావ్, యాధయ్య, మధుసూధన్ రెడ్డి, అరున్, ఆరోగ్యమ్మ తదితరులు పాల్గోన్నారు.



# గాంధీనగర్ అభివృద్ధికి కృషి చేస్తా

**- టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్**

**- కోటి, పటాస్, నవీన్ -ఆధ్వర్యంలో 200 వైకాపాకుటుంబాలు టీడీపీ లో చేరిక**





**గూడూరు ( ప్రశ్న న్యూస్)** గూడూరు పట్టణ పరిధిలోని గాంధీనగర్ నుండి 200 కుటుంబాల వారు టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సమక్షంలో తెలుగుదేశం లో చేరారు. గాంధీనగర్ నందు పోలేపల్లి కోటేశ్వరరావు, మాతంగి పటాష్, నవీన్ ఆధ్వర్యంలో 200 కుటుంబాల వైసీపీ వారిని,నియోజకవర్గం పరిశీలకులు షేక్ కరిముల్లా తో కలసి పార్టీ కండువా కప్పి సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో సునీల్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాం లోనే గాంధీనగర్ లో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. వైకాపా పాలనలో ఎటువంటి అభివృద్ధి కి గాంధీనగర్ నోచుకోలేదన్నారు. స్థలాల ఆక్రమణలను తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయం లో కట్టడి చేసి అక్రమార్కులకు అడ్డుకట్ట వేశానాన్నారు.దళితులకు వైకాపా పాలనలో రక్షణ కరువైందన్నారు. రోడ్డు విస్తరణ పనులలో గాంధీనగర్ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తాను సహకరించానన్నారు.తనను రానున్న ఎన్నికలలో ఆదరిస్తే స్థానికుడిగా గాంధీనగర్ అభివృద్ధి కి, సమస్యలు పరిష్కారానికి అందుబాటులో ఉంటూ కృషి చేస్తానన్నారు.అమ్మవడి ఇచ్చినట్లు ఇచ్చి నాన్న కు మద్యం బుడ్డీ లు త్రాగించి డబ్బులు ప్రభుత్వం వెనక్కి లాక్కుంటుందన్నారు.టీడీపీ, జనసేన ప్రకటించిన ఉమ్మడి మ్యానిఫెస్టో లోని సూపర్ -6 పథకాలు తో పేద ప్రజల అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు.మంగళపూరి కృష్ణయ్య,చిన పెంచలయ్య, దండునరసింహ,రాజశేఖర్, కరుణాకర్,వినయ్,శ్రీను,రొక్కరొక్కల నాగరాజు, మనోజ్,లక్ష్మీ,జ్యోతి,శ్రీదేవి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,సుబ్రహ్మణ్యం రాజు, మండల కమిటీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర రాజు, శ్రీనివాసులు రెడ్డి,స్థానిక నాయకులు ఏసుపాక పెంచలయ్య,బట్టేపాటి కృష్ణయ్య, రమేష్ రెడ్డి, రావూరు సురేంద్ర,చింతగుంట కృష్ణయ్య, శ్రీపాదం ఉదయ్, కేవీ నాయుడు, రత్నం యాదవ్, శ్రీవర్ధన్ రెడ్డి,ఆచారి,శ్యామ్, పట్టణ నాయకులు ముమ్మడి వెంకటేశ్వరరావు,నాలి మధు యాదవ్, జహంగీర్,శివకుమార్,బతిన ప్రణీత్ యాదవ్,పల్లి కోటేశ్వరరావు, వేల్పుల రమేష్,యదనపర్తి మధురెడ్డి, గూడూరు శివ, జనసేన నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం లో కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ

- స్వామి అమ్మవార్ల సన్నిధిలో శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఈఓ వెంకటేశు.
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఈఓ పెద్ది రాజు మరియు అధికారులు



**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం పట్టువస్త్రాలను సమర్పించారు. కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థాన ధర్మకర్తలమండలి అధ్యక్షులు ఎ. మోహన్ రెడ్డి. కార్యనిర్వహణాధికారి ఎ. వెంకటేశు ఈ



పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు అర్చకస్వాములు, వేదపండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ దేవస్థానం ధర్మకర్తలమండలి అధ్యక్షులు ఎ. మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యనిర్వహణాధికారి వెంకటేశు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో కాణిపాకం దేవస్థానం తరుపున పట్టువస్త్రాలను ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు. కార్యక్రమములో ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణిరెడ్డి, పలువురు అధికారులు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కు ఉచితబస్సులు ఏర్పటు: ఈఓ పెద్ది రాజు







**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)**బస్సు ప్రయాణించు మార్గంకైలాసద్వారం – హాటకేశ్వరం ఫాలధార : పంచధారసాక్షిగణపతి దేవాలయ – దేవస్థానం టోల్ గేట్ టూరిస్ట్ బస్ స్టాండ్ – గణేశసదనంయజ్ఞవాటిక వాహనాల పార్కింగ్:దేవస్థానం గోసంరక్షణశాల – మల్లమ్మకన్నీరు ప్రైవేటు సత్రాలు – దేవస్థానం అతిథిగృహాలు – రుద్రాపార్కు గంగాభవాని స్నానఘట్టాలు – ఆలయ పుష్కరిణిమండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం:కల్యాణకట్ట, దేవస్థానం డార్మిటరీ, పాతాళగంగ రోడ్డు ఆర్.టి.సి. బస్ స్టాండ్ – ప్రైవేటు సత్రాలు –దేవస్థానం టోల్గేట్

# డిగ్రీ లెక్చరర్‌గా ఎంపిక





మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన బంద రజిత W/Oరవికుమార్ గా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ రామగుండంలో విధులు నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్న ఆశయంతో ఎంతో కష్టపడి చదివారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన గురుకుల నియామక ఫలితాలలో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ లో డిగ్రీ లెక్చరర్ గా తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ లో జూనియర్ లెక్చరర్ గా నియామకం అయ్యారు . కృషి,పట్టుదల , ఆత్మ విశ్వాసం ఉంటే ఏదైనా సాధించగలమని నిరూపించారు .రెండు ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించినందుకు పలువురు అభినందించారు.

# ముకంటీస్వరుడి దేవస్థానం లో 5 వరోజు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

## రావణ వాహనసేవ పై స్వామి అమ్మవార్ల దర్శనం



**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు



జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.
అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోష కాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి. రావణ వాహనసేవ: ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహన సేవలలో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లకు రావణ వాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో రావణ వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డొల్ థాషా, మహిళా వీరగాసి కన్నడ జానపద కళా ప్రదర్శన, పురుషులు వీరగాసి కన్నడ కళా ప్రదర్శన, కాళికా నృత్యం, జాంజ్పథక, జానపద పగటి వేషాలు, గొరవనృత్యం, బుట్టబొమ్మలు, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి

# సున్నం చెరువు కబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- కిలో మీటరు మేర సున్నం చెరువును కబ్జా చేసిన భూభాకసురులు
- కబ్జా జరుగుతున్న చోద్యం చూస్తూ ప్రేక్షక పాత్ర పోషించిన ఇరిగేషన్, రెవెన్యూ,జీఎచ్ ఎంసి, అధికారులు
- కబ్జా జరిగిన అక్రమ కట్టడాలు కూలగొట్టి చెరువును సంరక్షించాలి
- కబ్జా దారుల పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ డివిజన్ పరిధిలో గల సున్నం చెరువు కబ్జాకు గురి అవుతున్న విషయం తెలుసుకోని ఇరిగేషన్,రెవెన్యూ, జీఎచ్ ఎంసి టౌన్ ప్లానింగ్, అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సున్నం చెరువు పరిధిలోని ఎఫ్ టీయల్, బఫర్ జోన్ లో సర్వే నంబర్ 16 లో మట్టి తో పూడ్చి అక్రమంగా ప్రహరి గోడలు నిర్మించి, అక్రమ కట్టడాలు చేస్తున్న భూ కబ్జాదారుల పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో



చెరువు కబ్జాకు గురి అవుతుంది అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పార్లమెంట్ సభ్యునిగా,ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చెరువులను సందర్శించి, చెరువు కబ్జాల నుండి కాపాడాలని కబ్జా దరులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరగా నేటి వరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని, కావున భూ కబ్జాదారుల పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెరువులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని,కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వారైన ఉపేక్షించే ప్రసక్తే లేదు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ నరేందర్, ఏఈ లక్ష్మీ నారాయణ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాజ్ కుమార్, జిహెచ్ఎంసి అధికారులు డిఈ ఆనంద్,ఏఈ రంజిత్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సహదేవ్,సాయి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అతి వేగంగా బైక్ నడిపిన వ్యక్తిపై కేసు



**రాయికల్** రాయికల్ పట్టణంలో ద్విచక్ర వాహనంను అతి వేగంగా నడిపిన ఎల్మా గణేష్ (20)పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని గాంధీ చౌరస్తా నుంచి భారత మాత చౌరస్తా వైపు ద్విచక వాహనం అతి వేగంగా నడిపి ప్రజలను భయబ్రాంతులకు గురిచేసాడని....సదరు వ్యక్తి నుంచి బైకు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజాపాలన సేవ కేంద్రంలో సంప్రదించాలి



**రాయికల్:** ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తుదారులకు కరెంటు జీరో బిల్లు, గ్యాస్ సిలిండర్ 500 రుపాయలకు రాకుంటే రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రంకు వచ్చి అప్డేట్ చేయించు కోవాలని కమిషన్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రజాపాలన ధరఖాస్తు రసీదు, గ్యాస్ కనెక్షన్ బుక్, మార్చి 2024 కరెంటు బిల్లుతో పాటు సెల్ ఫోన్ తీసుకోని మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# బీఆర్ఎస్ దుకాణం బంద్ అయింది

**హైదరాబాద్** బిఆర్ఎస్ దుకాణం క్లోజ్ అయింది. బిఆర్ఎస్ అధికారంలోకి రావడమన్నది కల . సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తే వార్తలో నిలుస్తామని బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. అధికార పక్షానికి .. ప్రతిపక్షానికి తేడా తెలియకుండా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. ప్రధాని ఎవరైనా రాష్ట్రాలకి పెద్దన్న పాత్ర పోషించాల్సిందే నని టీపీసీసీ ఉపాధ్యక్షులు శోభారాణి అన్నారు. మంగళవారం ఆమె గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. శోభారాణి మట్లాడుతూ బిఆర్ఎస్ నేతలని కాపాడుకునే పనిలో కెసిఆర్ ఉన్నారు. మా సీఎం పై విమర్శలు చేస్తే తాట తీస్తాం. నిరుద్యోగ యువత కి ఉద్యోగాలు వస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నేతలకి కడుపు మంట వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల మంది కి ఉద్యోగాలు ఇచ్చింది. కెసిఆర్ వారి కుటుంబ సభ్యులకి ఉద్యోగాలు కల్పించుకున్నారు.. తప్ప నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు. జీవో నంబర్ 3 గురించి తెలియకుండా కవిత మాట్లాడుతుంది. జీవో నంబర్ 3 పై అనుమానాలు ఉంటె కెసిఆర్ దగ్గరకి వెళ్లి ధర్నా చెయ్ కవిత అని అన్నారు. ..

# శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

- మహిళలకు అండగా భరోసా కేంద్రాలు
- సీపీ తరుణ్ జోషి

**రంగారెడ్డి** చకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి మంగళవారం ఎల్బి నగర్ జోన్ పరిధిలోని నాగోల్ పోలీస్ స్టేషన్, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ మరియు సిడిఇడబ్ల్యు భరోసా కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి నాగోల్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని అధికారులకు సూచించారు. స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించిన కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ, త్వరలోనే కేంద్ర ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉన్నందువల్ల మరింత అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక శక్తుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ఉండాలని ఆదేశించారు. భరోసా కేంద్రాల ద్వారా మహిళా సంరక్షణకు మరియు మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్ కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నంబర్ కి గానీ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.

# శివగాన స్వరాభిషేకం లో పాల్గొనాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఆహ్వానం

**జగిత్యాల** ఈ నెల 8 మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ గాయకుడు నక్కరాజు నిర్వహించే 24 గంటల నిర్విరామ మహదృఢ సంకల్ప శివ గాన స్వరాభిషేకం కార్యక్రమంలో. పాల్గొనాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ని కోరారు. మంగళవారం జగిత్యాల లోని ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు గడ్డం రమేష్ తో కలిసి నక్క రాజు ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు.
జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్డు లోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో మాహా శివరాత్రి సంధర్భంగా ప్రముఖ గాయకులు,బుగ్గారం వాస్తవ్యులు నక్క రాజు ఈనెల 8న ఉదయం 8 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ద్వాదశ వసంతాలలో భాగంగా 6వ సారి మాహాదృఢ సంకల్ప శివ గాన స్వరాభిషేకం కార్యక్రమం ఉంటుందని కోరగా ఒక మంచి ఆధ్యాత్మిక కార్యక్రమం తప్పకుండా పాల్గొంటానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారని రాజు చెప్పారు.

# కాజీపేట రైల్వే స్టేషన్‌లో అగ్ని ప్రమాదం

**వరంగల్** వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ లో అగ్నిప్రమాదం జరిగింది. కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఆగివున్న రైలులో మంటలు చెలరేగడంతో అక్కడంతా భయాందోళన వాతావరణం నెలకొంది. మంటలతో పాటు భారీగా పొగ అలుముకుంది. ఆ ప్రాంత మంతా చీకటి మయం అయ్యింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే అప్రమత్తం అయ్యారు.

మంటలు చెలరేగిన బోగీ వద్దకు వెళ్లారు. మంటలను అదుపు చేశారు. ఆగివున్న రైలు బోగీలో మంటలు ఎలా చెలరేగాయనేది తెలియరాలేదు. దీనిపై కేసు నమోదు చేశామనీ రైల్వే పోలీసులు తెలిపారు. విచారణ తర్వాత అన్ని వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. రైలు బోగీలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేరనీ.. దాంతో పెను ప్రమాదం తప్పిందని రైల్వే సిబ్బంది తెలిపారు. కొన్నాళ్లుగా ఇండియన్ రైల్వేలో వరుసగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఒకదాని తర్వాత మరోటి సంభవించాయి. కొన్ని ప్రమాదాల్లో ప్రయాణికులు చనిపోగా.. ఇంకొన్ని ప్రమాదాలు ప్రయాణికుల్లో భయాందోళనను రేకెత్తించాయి. తాజాగా కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఆగివున్న రైలు బోగీలో చెలరేగిన మంటలు జనాన్ని పరుగులు పెట్టించాయి.

# ఇవి తరచుగా తింటే ప్లేట్‌లెట్స్ కౌంట్ పెరుగుతుంది! అంతేకాదు..

పాలకూర, బచ్చలికూర వంటి ఆకుకూరలు, దానిమ్మ పండ్లు, డ్రై ఫ్రూట్స్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మీకోసం..
పాలకూర, బచ్చలి కూర తింటే పాలకూర, బచ్చలికూర లాంటి ఆకు కూరలు మీ కంటి చూపును మెరుగుపరుస్తాయి.పాలకూరలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి.ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్లు కంటి సమస్యలపై పోరాడటంతో ప్రముఖపాత్ర పోషిస్తాయి.ఆకుకూరలు.. మాక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం లాంటి సమస్యల నుంచి రక్షించి కార్నియాను ఆరోగ్యంగా ఉంచుతాయి.



### దానిమ్మ


దానిమ్మ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.రక్తహీనతతో బాధపడేవారిని దానిమ్మ తినమని సలహా ఇస్తారు.ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ రోగ నిరోధక శక్తికి పెంచుతాయి.

అంతేనా దానిమ్మని రెగ్యులర్‌గా తింటే ప్లేట్‌లెట్స్ కౌంట్ పెరుగుతుందని ఓ పరిశోధనలో తేలింది.కాబట్టి ప్లేట్‌లెట్స్‌ని పెంచుకునేందుకు దానిమ్మ బాగా ఉపయోగపడుతుంది.

### డ్రై ఫ్రూట్స్

డ్రై ఫ్రూట్స్... శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి.దీంతోపాటు కంటిచూపును మెరుగు పర్చి నేత్ర సంబంధ సమస్యలను దూరం చేస్తాయి.వీటి లో విటమిన్ ఇ, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి.

# ఇవి మామూలు టొమాటోలు కావు.. బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



టొమాటోలు సహజసిద్ధంగానే కొన్ని పోషకాలను కలిగి ఉంటాయి. టొమాటోల్లోని పోషకాలు మరింత సమర్థంగా పనిచేసేలా బ్రిటిష్ శాస్త్రవేత్తలు జన్యుమార్పిడి ద్వారా రూపొందించారు. జన్యుమార్పిడి ద్వారా పండించిన ఈ టొమాటోలను వారు 'సూపర్ టొమాటోలు' అని అంటున్నారు.ఈ సూపర్ టొమాటోల విశేషమేమిటంటే, వీటిలో కోడిగుడ్ల కంటే రెట్టింపు స్థాయిలో విటమిన్ డి3 ఉంటుంది. సాధారణ టొమాటోల్లో ఉండే 'ప్రో విటమిన్' కొంత కొలెస్ట్రాల్‌గా రూపాంతరం చెందుతుంది. 'సీఆర్ఐఎస్‌పీఆర్' అనే జీన్ ఎడిటింగ్ పద్ధతిలో, 'ప్రో విటమిన్' కొలెస్ట్రాల్‌గా రూపాంతరం చెందేలా చేసే జన్యువులో మార్పు తీసుకొచ్చారు. ఫలితంగా 'ప్రోవిటమిన్' మరింత విటమిన్ డి3గా మారేలా చేశారు. నార్విచ్‌లోని జాన్ ఇన్నెస్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ అద్భుతాన్ని సాధించారు.విటమిన్ డి3 పుష్కలంగా ఉండే ఈ టొమాటోలు డెమెన్షియా, పార్కిన్‌సన్, కేన్సర్ వంటి వ్యాధులను సమర్థంగా నివారించగలవని వారు చెబుతున్నారు.

# ప్లేట్‌లో ఈ కలర్ పండ్లు, కూరగాయలుంటే ఆరోగ్యం మీ వెంటే!!

రోజుకు ఐదురకాల పండ్లు లేదా కూరగాయలు తినడం ఆరోగ్యానికి చాలామంది. అయితే, ఆరోగ్యకర ఆహారం అంటే ఎక్కువ పండ్లు, కూరగాయలు తీసుకోవడం కాదు.. వేటిని తీసుకుంటారనేది ముఖ్యమని అంటున్నారు నిపుణులు. ఇందుకోసం రెయిన్ బో డైట్ ప్లాన్‌ను సూచిస్తున్నారు. ప్లేటులో ఇంద్రధనుస్సు రంగుల్లా పండ్లు, కూరగాయలు ఉండాలని అంటున్నారు. అలా రంగురంగుల్లో ప్లేట్ ఉంటే ఉత్సాహంగా తినగలమని చెబుతున్నారు.ఆకుపచ్చ, ఎరుపు, ఊదా, పసుపు, నారింజలాంటి వివిధ రంగుల పండ్లు, కూరగాయలు ప్లేట్‌లో ఉండాలని నిపుణులు అంటున్నారు. ఇందులో మన శరీరానికి కావాల్సినంత వైవిధ్యమైన పోషకాలు, విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఈ రెయిన్ బో డైట్ వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మన శరీరానికి క్యాన్సర్‌తో పోరాడే శక్తి లభిస్తుంది.



1.ఎరుపు

ఎరుపు రంగు పండ్లు, కూరగాయల్లో ఆంథోసైనిన్స్ అనే పిగ్మెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. దానిమ్మ, ఎర్ర మిరియాలు, స్ట్రాబెర్రీలు, టొమాటోలు రోజులో కచ్చితంగా తీసుకోవాలి. ఇవి చర్మానికి మేలు చేస్తాయి. మధుమేహం వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి స్ట్రోక్, గుండె జబ్బులు రాకుండా రక్షిస్తాయి.

2.నారింజ, పసుపు



నారింజ, పసుపు రంగు పండ్లు, కూరగాయల్లో కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. క్యారెట్, నిమ్మకాయలు, నారింజ, మామిడి, చిలగడదుంపలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కళ్లకు ప్రయోజనకరమైనవి. చర్మానికి ఆరోగ్యకరమైనవి. కీళ్ల ఆరోగ్యానికి ఇవి సహాయపడతాయి.

3. ఆకుపచ్చ

ఆకు కూరల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. వీటిని రోజూ ఆహారంలో చేర్చుకోవాలి. బ్రొకోలీ, బ్రస్సెల్స్‌లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. కివీ పండ్లు, గ్రీన్‌బెల్ పెప్పర్స్‌లో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. ఆహారంలో రోజూ వీటిని చేర్చుకోవడం వల్ల శరీరం మొత్తం క్లీన్ అవుతుంది. కణజాల మరమ్మతులో ఇవి సహాయపడుతాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

4. నీలం, ఊదా రంగు



నీలం, ఉదారంగు పండ్లు, కూరగాయల్లో ఫైటో న్యూట్రియెంట్లు పుష్కలంగా ఉంటాయి. బ్లాక్ బెర్రీస్, రేగు పండ్లు, బ్లూ బెర్రీస్, రెడ్ క్యాబేజీ, వంకాయలు ఆరోగ్యానికి మంచివి. మూత్రనాళం ఆరోగ్యానికి సహాయపడతాయి. శరీరంలో వాపులను తగ్గిస్తాయి. జ్ఞాపకశక్తి కోల్పోయే అవకాశాన్ని తగ్గిస్తాయి.

5. బ్రౌన్ రంగు

బ్రౌన్ రంగు పండ్లు, కూరగాయల్లో ఫైబర అధికంగా ఉంటుంది. గోధుమరంగు తాజా పండ్లు, గింజలు, తృణధాన్యాలను ప్రతిరోజూ తప్పక తీసుకోవాలి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. పేగు కదలికలను నియంత్రిస్తాయి. కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుతాయి. జీర్ణక్రియ సాఫీగా ఉండేలా చూస్తాయి. బరువు నిర్వహణలో సహాయపడతాయి.



# చలిలో అనారోగ్యం... నెయ్యితో వైద్యం

ప్రస్తుతం వ్యాధి నిరోధక సామర్థ్యం / ఇమ్యూనిటీ మీద సర్వత్రా అవగాహన పెరిగిన నేపథ్యంలో నెయ్యి అనేది ఒక సహజమైన ఇమ్యూనిటీ బూస్టర్‌గా ఆహార నిపుణులు సిఫ్స్‌ఫార్మ్ నిర్వాహకులు కిషోర్ ఇందుకూరి అభివర్ణిస్తున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ తో పాటు ఇతర పలు సంస్థలు కూడా నెయ్యి అందించే ఆరోగ్య లాభాలను ధృవీకరించిన నేపథ్యంలో నెయ్యి వినియోగం వల్ల కలిగే పలు ప్రయోజనాలు ఆయన వివరించారిలా..దేశీ నెయ్యి యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. తద్వారా వింటర్ సీజన్‌లో విభిన్న రకాల వైరస్‌లను అడ్డుకుని ఫ్లూ, దగ్గు, జలుబుల నుంచి రక్షిస్తుంది. ఆయుర్వేద గ్రంథాల ప్రకారం... దేహంలోని అంతర్గత ఉష్ణాన్ని క్రమబద్ధీకరించి ఉంచేందుకు నెయ్యి సహకరిస్తుంది. అందువల్లే దీనిని చలికాలపు వంటకాలు, గజర్ కా హల్వా, మూంగ్ దాల్ హల్వా తదితర మిఠాయిల్లో ఎక్కువ వినియోగిస్తారు. శీతాకాలంలో ప్రధాన పండగలు రావడం, ఆ సమయంలో దీపాలను సైతం నెయ్యి తో వెలిగించడం వెనుక అంతరార్థం ఇదే. అలాగే పిండివంటలు వండుకోవడం సర్వ సాధారణం. గారెలు, బూరెలు, అరిసెలు...మరేవైనా సరే వాటి తయారీలో ఆయిల్ వినియోగం తప్పనిసరి. అయితే వీలైనంత వరకూ పిండి వంటలు నెయ్యితో వండడం శ్రేష్టమంటున్నారు నిపుణులు సంప్రదాయంగా మన భారతదేశ వంటల విధానంలో నెయ్యి ఒక తప్పనిసరి ముడి సరుకు. మరీ ముఖ్యంగా శాఖాహార వంటలకు సంబంధించి అటు రుచిని ఇటు ఆరోగ్యాన్ని పెంచేందుకు నెయ్యి తప్పనిసరిగా వినియోగించేవారు. అయితే రిఫైండ్ ఆయిల్స్‌తో నెయ్యిని మేళవించడం అనేది ఆధునికులు చేస్తున్న అతిపెద్ద పొరపాటని పోషకాహార నిపుణుల మాట. పుష్కలంగా నీరుతో పాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా నెయ్యిలో పుష్కలంగా ఉంటాయి. తద్వారా వ్యాధి నిరోధకత పెంపొందుతుంది. శరీరం కొవ్వును గ్రహించడంలో నెయ్యి సహకరిస్తుంది. బరువు తగ్గించే మార్గాల్లో నెయ్యి వాడకం కూడా ఒకటని నవతరం వైద్యులు చెబుతున్నారు. నెయ్యిలో శరీరానికి అవసరమైన, కొవ్వును కరిగించే ద్రవపదార్థాలు, శరీర ధర్మాల్ని నిర్వర్తించడంలో సహకరించే డి,కె,ఇ,ఇ విటమిన్స్ ఉంటాయి. దీనిలో బ్యుటిరిక్ యాసిడ్ ఉంటుంది. దీనిని పెద్ద పేగు కణాలు శక్తి కారకంగా ఉపయోగించుకుంటాయి. హార్మోన్ల సమతుల్యాన్ని కాపాడడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌ను కాపాడుతుంది. కణాల విధులను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ రాకను నెయ్యిలోని అధిక వేడి గుణం అడ్డుకుంటుంది. పరగడుపున ఉదయం పూట నెయ్యిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కణాల పునరుజ్జీవన ప్రక్రియను అది బలోపేతం చేస్తుంది.



# శతక నీతి సుమతి అద్దం... అబద్ధం

'బలవంతుడనాకేమని పలువురితో నిగ్రహించి పలుకు టమేలా/బలవంతమైన సర్పము చలిచీమల చేతి చిక్కి చావదే సుమతీ !' అన్న సుమతీ శతకకారుడి నీతి సూత్రాన్ని చర్చించుకుంటున్నాం... నిజానికి ఏ కాలానికి ఆ కాలంలో పెద్దలు పిల్లలను మంచి మార్గంలో పెట్టడానికి ఇటువంటి హితోక్తులు చాలా చెబుతుంటారు. వాటిని విని అనుసరించిన వారు విచక్షణతో, వివేకంతో వారి జీవితాలను సుఖమయం చేసుకుంటుంటారు.నందుల చరిత్ర తెలిసే ఉంటుంది. కేవలం పొగరుబోతు తనంతో, అతిశయంతో నిష్కారణంగా వైరం పెట్టుకొని మలయకేతు, పర్వతకుడు, వైరోచకుడు..ఇలా ఎంతో మంది రాజులను అవమానించారు. ఆ క్రమంలోనే అన్నశాలలోకి అన్నం తినడానికి కూర్చొన్న చాణక్యుడిని అవమానకరంగా మాట్లాడారు. ఆయన చాలా గొప్పవాడు, మహావిద్వాంసుడు, మహా మేధావి అంటూ అందరూ చెబుతున్నా వినకుండా జుట్టుపట్టి ఈడ్పించారు నందులు. పిలక ఊడిపోయింది.. మిమ్మల్ని పదవీచ్యుతుడిని చేసేదాకా ఈ పిలక ముడి వేయను.. అని అక్కడే శపథం చేసాడు చాణక్యుడు.చంద్రగుప్తుణ్ణి ముందు నిలబెట్టి నందుల చేతిలో అవమానం పొందిన రాజులందరినీ ఏకం చేసిన చాణక్యుడు వ్యూహరచన చేసిన యుద్ధంలో ఇంత గొప్ప నందులు ఏమయిపోయారు. మొత్తం వంశమే మిగలకుండా పోయింది. నందుల మీద అపార ప్రేమ కలిగిన మహా మేధావి ఒకాయన ఉండేవాడు. ఆయన పేరు రాక్షసుడు. చాణక్యుడికి ప్రతిభకు లొంగిపోయి చంద్రగుప్తుడికి ప్రధానమంత్రి అయ్యాడు.చంద్రగుప్తుడు తన అభిరుచి మేరకు ఒక రాజభవనం కట్టించుకున్నాడు. మొత్తం సిద్ధమయిన తరువాత దానిలో ఉండడానికి చాణక్యుడి అనుమతి కోరాడు. 'వీల్లేదు' అని శాసించాడు రాజగురువు. చంద్రగుప్తుడు చిన్నాచితకా రాజేమీ కాదు... అప్పట్లో భారత దేశంలో వైభవంగా వెలిగిన మగధ సామ్రాజ్యాధిపతి. అంత గొప్ప రాజ్యానికి తిరుగులేని మహారాజయి ఉండి తను ఇష్టపడి కట్టించుకున్న ఇంట్లోకి పోవడానికి అనుమతి అడగడం, దాన్ని చాణక్యుడు తిరస్కరించిన వెంటనే సమ్మతించడం... సాధారణ విషయమేమీ కాదు. వినయం అంటే అదీ. చెప్పినంత సులువు కాదు అలా ఉండడం.

## ఆహార భద్రత...అందరి వ్యవహారం

తిండి కలిగితే కండ కలదోయ్ అని మహాకవి గురుజాడ అప్పారావు చాలా తేలికగా చెప్పేశారు గానీ.. ఈ కాలంలో తిండి ఒక్కదానితోనే కండలు వచ్చేయవు. ఆ కండలతో కలిసి ఆరోగ్యమూ సమకూరాల ంటే.. ఏం తింటున్నాం? ఎలా తింటున్నాం? ఎప్పుడు.. ఎక్కడ తింటున్నామన్నదీ ముఖ్యం. అవగాహన లోపం కొంత.. కాలుష్యం మరికొంత కలిసి.. ఆహారం కారణంగా కొన్ని అనారోగ్య సమస్యలను తెలియకుండానే చవిచూస్తున్నాం.

ఆహార భద్రత... అందరి వ్యవహారం : ఆహార భద్రత దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019లో మొదలుపెట్టింది. తినే తిండి వల్ల కలిగే నష్టాలపై, రాగల ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, తద్వారా మానవ ఆరోగ్యానికి, ఆహార భద్రతకు, ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి, పర్యాటకానికి సాయపడటం లక్ష్యం. గతేడాది అడిస్ అబాబా, జెనీవాలో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో 'ఆహార భద్రత–భవిష్యత్తు' అనే అంశంపై చర్చలు జరిగాయి. మేలైన ఆహారం తగినంత అందరికీ లభించడం వెనుక సామాజిక ఆర్థిక కారణాలు ఉండవచ్చుగానీ, దీని ప్రభావం మాత్రం అందరిపై ఉంటుందని డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేస్తోంది. అందుకే ఈ ఏడాది 'ఆహార భద్రత.. అందరి వ్యవహారం' అనే ఇతివృత్తంతో కార్యక్రమాలను రూపొందించింది. మనం తినే ఆహారం సురక్షితంగా ఉండేందుకు, మన ఆరోగ్యాన్ని పాడుచేయకుండా ఉండేందుకు పొలంలోని రైతు మొదలుకొని, విధానాలు రూపొందించే ప్రభుత్వాధినేతల వరకూ ప్రతి ఒక్కరు తమదైన పాత్ర పోషించాలని డబ్ల్యూహెచ్ఓ చెబుతోంది. ఫలితంగా కలుషిత ఆహారం తినడం వల్ల వచ్చే వ్యాధుల భారం తగ్గి సమాజం అభివృద్ధి చెందుతుందని అంచనా.

# మంచి మాట: సాధన.. ఓ తపస్సు

ఏ విద్యలోనైనా పట్టు రావాలంటే సాధన అవసరం. అది నిరంతరం కొనసాగాలి. 'అభ్యాసం కూసు విద్య..' అన్నారు కదా పెద్దలు. అభ్యసించటానికి శ్రద్ధాసక్తులే కాక అకుంఠిత దీక్ష కావాలి. దానికి పట్టుదల కలవాలి. ఇష్టపడి నేర్చుకున్న ఒక విద్యను అభ్యసించవలసి వుంటుంది.ఆ విద్యను సరిగా ఒక గురువు వద్ద నేర్చుకోవాలి. సుశిక్షితులైన పిదప నేర్చిన విద్యను అభ్యసించాలి. అపుడే దానికొక దిశ దశ ఏర్పడతాయి. సక్రమ మార్గం ఏర్పడుతుంది. నేర్చుకున్న విద్య కరతలామలకమవ్వాలంటే అభ్యాసం వల్లే సాధ్యం. సరైన శిక్షణ లేని విద్య సాధన చేయటం సమయం వృథా. ఇక్కడ జాగరూకత చాలా అవసరం.తపస్సుకు మనో నిశ్చలత అత్యంత ప్రధానమైనది. ఒక దైవాన్ని మనస్సు లో ప్రతిష్టించుకోవాలి. ఆ దేవుడి నామాన్నో.. మంత్రాన్నో ఉచ్చరిస్తూ వుండాలి.జగాన్ని మరవాలి. పెదవుల కదలికలు నెమ్మది.. నెమ్మదిగా అదృశ్యమై మీ ఉచ్ఛ్వాస,.. నిశ్వాసాలే ఆ నామ, మంత్రాలవుతాయి. ఇది తపస్సులో గొప్ప దశ. ఆ అద్భుత స్థితికి చేరగలిగామా.. తపస్సులో అత్యున్నత దశకు చేరుకున్నట్టే. సాధనలో కూడ అంతటి త్రికరణ శుద్ధి కావాలి. అపుడే మనం అభ్యసిస్తున్నా దానిలో గొప్ప ప్రావీణ్యం పొందుతాం.ఎలాగూ మన మనస్సుకు నచ్చిన విద్యను ఎంపిక చేసుకుంటాం కనుక ఆమూలాగ్రంగా నేర్చుకోవాలి. ఏకాగ్రతతో సాధన చేయాలి. మన శక్తియుక్తుల్ని ధారపోయాలి. సంకల్పం... పట్టుదల..మనోనిశ్చలత.. ఏకాగ్రత.. ఈ శక్తుల పిల్ల కాలువలన్నీ సాధన అనే మహా నదిగా మారిన వేళ.. మార్చుకున్న వారికి విద్య స్వాధీనమై.. విద్వత్తు వశమవదా..!సా.. ధ.. న అనే మూడు అక్షరాల వెనుక ఇన్ని శక్తుల కలయిక ఉందని.. ఉంటుందని గ్రహించాలి. అలా గ్రహించిన వారే వాటిని తమలో అంతర్గతంగా వుంటే గుర్తిస్తారు. లేకుంటే అలవరచుకుంటారు.అటువంటి వారే ఆ సాధనా తపస్సులో పరిపూర్ణులవుతారు. ఆ తపోఫలితాన్ని పొందుతారు. సాధారణంగా ఎవరైనా.. నేర్చుకున్న విద్యను సాధన చేస్తారు. ఇది లోకరీతి. గురువు చెప్పిన విద్యను దాని లోతుపాతులను క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే బాగా అభ్యసించాలి. జీవితంతో పోల్చి చూసుకోవాలి. స్వీయ అనుభవాలు, ఇతరుల అనుభవాలు పరిశీలించాలి. ఆ సాధనకు విచక్షణ,వివేచనల తోడు చేసి మరింతగా గట్టిపరచుకోవాలి.కొందరికి అద్భుత ప్రతిభా వ్యుత్పత్తులంటాయి. వారి వైఖరే వేరు. అసలు గురువునుండి విద్యను గ్రహించి ఆకళింపు చేసుకునే పద్ధతే విభిన్నం. కౌరవులకు .. పాండవులకు విలువిద్య నేర్పే ఆరంభ దశలోనే.. బాణంతో ఛేధించవలసిన పక్షికన్ను తప్ప ఇంకేమి కనుపించటంలేదన్న అర్జునుడి మాటలతో అతనే ఆ విద్యకు సరైన అర్హుడని నిర్ణయించుకున్నాడు ద్రోణాచార్యుడు. గొప్ప కలయిక వారిరువురిది. ఏకాగ్రతతో గురువు చెప్పిన విద్యను సా ధ. న



చేయసాగాడు.ఓ రాత్రివేళ.. దీపంలేని తరుణాన... భోజనం చేయగలిగిన పార్థుడు ఒక అద్భుతమైన ఆలోచన చేశాడు. చీకటిలో శబ్దాన్ని బట్టి.. ఆ దిశ వైపు బాణం వేసి వేటాడటం నేర్చుకున్నాడు. గొప్పగా సాధన చేసాడు. పట్టు సంపాదించాడు. తన గురువు మెప్పు పొందాడు. గురువు నేర్పిన విద్యను సాధన చేసే క్రమంలో వచ్చే ఆలోచనలకు తన అద్భుత ఊహాశక్తిని మేళవించి తాను నేర్చిన.. నేర్చుకుంటున్న విద్యకు ఒక రూపు.. కోణం.. ఓ వైవిధ్యతను.. ఓ విభిన్నతను కలిపి ఆ విద్యను పరివ్యాపితం చేసాడు తన శక్తి యుక్తులతో. తన గురు ప్రశంస పొందాడు. అలా విశేషమైన ప్రతిభ కల శిష్యులుంటారు.ప్రతిభకు వైవిధ్యం తోడైతే అది ఓ అద్భుతమే. అంతే కాదు.. ఓ నవ నవోన్మేషమే అవుతుంది. విశ్వనాథ సత్యనారాయణ, మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభృతులు అటువంటి ప్రతిభ సంపన్నులే.నిరంతర సాధన మన సామర్థ్యాన్ని పెంచుతుంది. ఎనలేని ఆత్మ విశ్వాసాన్నిస్తుంది. పొరపాట్లు.. తప్పిదాలను గమనించి వాటిని సరిదిద్దుకునే అవకాశమిస్తుంది.


విద్యాప్రతిభను ప్రదర్శించే సందర్భాలు నల్లేరు మీద బండిలా సాగాలంటే అభ్యాసం తప్పదు. భూ గర్భంలోని రత్నం వంటిదే ప్రతిభ. రత్నాన్ని వెలిక్కితీసి సానపెడితే కాని ధగధగద్ధాయమానంగా ప్రకాశించదు. మనలోని పాడగలిగే గొంతుకకైనా.. అద్భుత కవితాశక్తికైనా... చిత్రలేఖనా ప్రతిభకైనా మార్గదర్శకత్వం చేయగల గొప్పగురువు కావాలి. ఆయన నుండి పొందిన మన జ్ఞానానికొక పరిపుష్టి.. పరిపూర్ణత.. అద్భుత స్వాధీనత.. రాణింపు రావాలంటే సాధన కావాలి.ఒక విద్వాంసుడి.. లేదా ఒక కళాకారుడి ప్రతిభ నిజానికి పేరు ప్రఖ్యాతులు ఎంత బాగా వస్తే వారు అంత ఎక్కువగా సాధన చేయాలి. ఒక కళాకారుడు అత్యున్నత స్థాయికి చేరిన తరువాత అతని ప్రదర్శన తిలకించటానికి వచ్చేప్రేక్షకులు అది అత్యున్నతంగా ఉండాలని... ఉంటుందని ఆశించి వస్తారు. అది ఎంతో సహజమైనది. తాను ఎప్పుడూ ఇస్తున్న ప్రదర్శనే కదా.. సాధన ఎందుకు చేయాలన్న ఆలోచన ఏ కళాకారుడికైనా.. పండితుడికైనా వచ్చిన క్షణం అతడి ప్రతిభాభానుడికి మేఘాలు కమ్ముతాయి.

కళాకారులు ఎంతటి లోకప్రసిద్ధులైతే అంతటి సాధన కావాలి. చేయాలి. వారి స్థాయికి తగ్గని ప్రదర్శన ఇవ్వాలి.అలా ఇవ్వాలంటే సాధన చేయక తప్పదు.సాధన చేసే క్రమంలో ఏకాగ్రత.. పట్టుదలలు సడలకూడదు. మనస్సు చంచలం కాకూడదు. సాధన ఎంత కాలం చేయాలి, దీనిని ఎక్కడ ఆపాలి..? అసలు ఆపచ్చా... అన్న ప్రశ్నలు.. సందేహాలు వస్తుంటాయి. సాధన నిలుప్రు చేయటం అన్న ఆలోచనే పుట్టకూడదు మనలో. వచ్చిన క్షణం మనలో నేర్చుకునే తపన చనిపోతుంది. చాలానే నేర్చుకున్నామన్న తృప్తి.. ఇంకా నేర్చుకోవలసిన అవసరం లేదన్న ఆలోచనే అందుకు కారణం!సాధనకు దూరమయ్యామంటే నేర్చుకున్న విద్య మీద పట్టు తగ్గచ్చు. అందుకే సాధన ఒక జీవనది కావాలి. ఎంత సాధన చేస్తే. అంత పరిపూర్ణత. అంత అలవోకగా చేయగల సామర్థ్యం వస్తుంది. నేర్చుకునే సమయంలో సాధన చాలా మంది చేస్తారు. ఇది సహజం. ఒక దశకు చేరుకున్న తరువాత శ్రద్ధ పెట్టం. కాని సాధన ఊపిరున్నంత వరకు చేయాల్సిందే. అలా చేసినవారే తమ విద్వత్తును, దానిలోని సారాన్ని అనాయాసంగా చదువరులకు లేదా శ్రోతలకు ఇవ్వగలరు. రంజింప చేయగలరు.

# రోడ్డు కబ్జా చేసి అక్రమ నిర్మాణం

- ఫిర్యాదు చేసిన స్పందించని ఏసిపి గిరిరాజ్
- కాప్రా సర్కిల్ పరిధిలో అవినీతి పాలన
- టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాలు ఇస్తే చాలు కన్నెత్తి చూడరా.?
- స్టిల్ట్ లో నిర్మాణాలు అయిన చర్యలు తీసుకొని ఏసిపి గిరిరాజ్
- అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ఏసిపి కి భయం ఎందుకు.?
- లంచాలు తిన్నారా.? అక్రమ నిర్మాణాల కూల్చివేతకు వెనకాడుతున్నారు









**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. ఇక్కడ సిబ్బంది అధికారుల అవినీతి అంతా ఇంతా కాదు లంచాలు ఇస్తే దేనికైనా సై అన్నట్లుగా మారింది పరిస్థితి. అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి స్థానికులు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో ఏసీపీ గిరిరాజ్ పూర్తిగా విఫలం చెందారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టవలసిన ఏసిపి నిమ్మకు నీరు ఎత్తైనట్లు వ్యవహరిస్తున్నారని కనీస ఉద్యోగ బాధ్యతలు కూడా నిర్వహించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రకుంట మహిళా మండలి ఎదురుగా సిసి రోడ్డుని తవ్వి ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డు కబ్జా చేసి ఓ అక్రమ నిర్మాణ దారుడు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నారని స్థానికులు జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయిన సిబ్బంది, అధికారులు ఇప్పటివరకు అక్కడ కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రోడ్డు కబ్జా చేసిన అధికారులు పట్టించుకోకుంటే ఇక ఎవరూ పట్టించుకుంటారని అధికారులకు నెలనెలా లక్షలలో జీతాలు వస్తున్న ప్రభుత్వా నియమ నిబంధనలను అమలుపరచడం లేదని ఇలాంటి అవినీతి అధికారుల వల్ల ప్రభుత్వానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని స్థానికులు మండిపడుతున్నారు.

### తీవ్రమైన ఏసిపి గిరిరాజ్ బాధ్యతారాహిత్యం..

అక్రమ నిర్మాణాలపై పత్రికలలో కథనాలు వచ్చిన కాప్రా సర్కిల్ ఏసిపి గిరిరాజ్ నిమ్మకు నీరెతనట్లు వ్యవహరిస్తున్నారని ఇంచార్జ్ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో పూర్తి అభిఫలం చెందారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు, రోడ్డు కబ్జా చేసి నిర్మాణాలు, అక్రమ షెడ్లు, అక్రమ సెల్లార్లు ఇలా ప్రతి నిర్మాణం ఏసీపి గిరిరాజు కనుసైగల్లో అక్రమమే వాటిని కూల్చకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమలానగర్ వార్డు ఆఫీసు ముందు కమల నగర్ టీ టైం వీధిలో స్టిల్ట్ లో అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేసి నా ఏసిపి వాటిని ఇప్పటివరకు కూల్చివేతలు చేయకపోవడం ఆయన అవినీతికి నిదర్శనం అన్నారు ఆయన చేతిలో ఉన్న అధికారాలను కూడా డబ్బులకు అమ్ముకోవడం విడ్డూరంగా ఉందని ఏసీపి అవినీతిపై విజిలెన్స్ లేదా ఏసీబీ అధికారులచే పూర్తిస్థాయి విచారణ చేపించారని నాచారం వాసులు కోరుతున్నారు.

## బీహార్‌లో కొలిక్కి వచ్చిన సీట్ల పంపకం

**- బీజేపీకి 17, జేడీయూకు 14**



**పాట్నా (ప్రశ్న న్యూస్)** బీహార్‌లో ఎన్డీయే కూటమి మధ్య సీట్ల పంపకం కొలిక్కి వచ్చినట్లుగా కనిపిస్తోంది. మొత్తం 40 స్థానాలకు గాను బీజేపీ 17 సీట్లలో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూకు 14 సీట్లు, చిరాగ్ పాశ్వాన్, పశుపతి పరాస్‌లకు ఆరు సీట్లు ఇవ్వాలని బీజేపీ భావిస్తోందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉపేంద్ర కుశ్వాహ, మాంఝీ పార్టీలకు ఒక్కో సీటు ఇవ్వనుంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల పంపకాలకు సంబంధించి చర్చించేందుకు బీజేపీ ఎన్నికల కమిటీ సమావేశం పాట్నాలో సమావేశమైంది. ఈ సమావేశంలో బీజేపీ బీహార్ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి మాట్లాడుతూ ఎన్నికల కమిటీ సమావేశం జరిగిందని, త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. తాము పదిహేడు సీట్లు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. 2019 లోక్ సభ ఎన్నికల సమయంలో జేడీయూ, చిరాగ్ పాశ్వాన్ మిత్రులుగా ఉన్నారు. ఇప్పుడు ఉపేంద్ర కుశ్వాహ నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ, జితిన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్థానీ అవామీ మోర్చా, లోక్ జనశక్తి పార్టీకి చెందిన రెండు వర్గాలు ఎన్డీయే భాగస్వాములుగా ఉన్నాయి.

## భారత్ ఎప్పుడూ ఒక దేశం కాదు

**- డీఎంకే ఎంపీ రాజా వివాదాస్పద వ్యాఖ్యలు**
**- అరెస్ట్ చేయాలని బీజేపీ డిమాండ్**



**చెన్నై (ప్రశ్న న్యూస్)** డీఎంకే ఎంపీ ఎ. రాజా భారత దేశంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. భారత్ ఎప్పుడూ ఒక దేశం కాదన్న ఆయన వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇటీవల ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో రాజా మాట్లాడుతూ, భారత్ ఎప్పుడూ ఒక దేశం కాదని ఎప్పుడూ ఒక దేశంగా లేదన్నారు. ఒకే భాష, ఒకే సంప్రదాయం, ఒకే సంస్కృతి వంటి లక్షణాలు ఉంటే ఒకే దేశం అంటారని వ్యాఖ్యానించారు. కానీ భారత్ అలా కాదని భిన్న భాషలు, విభిన్న సంస్కృతులు కలిగిన రాష్ట్రాలు దేశంగా ఏర్పడ్డాయన్నారు. అందుకే ఇది దేశం కాదని ఉపఖండం అని ఇక్కడ భిన్నత్వంలో ఏకత్వం ఉంటుందన్నారు. తనకు రాముడి పైనా రామాయణం పైన విశ్వాసం లేదని కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాజా వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. డీఎంకే నేతల నుంచి ఇలాంటి విద్వేష ప్రసంగాలు చూస్తూనే ఉన్నామని ధ్వజమెత్తింది. సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు మరవకముందే రాజా ఇలా మాట్లాడటం దారుణమని పేర్కొంది. రాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ సహా ఇండియా కూటమి పార్టీలు స్పందించాలని డిమాండ్ చేసింది. డీఎంకే నేతను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసింది. రాజా చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో కాంగ్రెస్ కూడా స్పందించింది. ఆ వ్యాఖ్యలతో తాము వంద శాతం ఏకీభవించడం లేదని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ అన్నారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఎవరైనా ఏదైనా మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలన్నారు.

# రేవంత్ రెడ్డితో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ



### - కాంగ్రెస్‌లో చేరతారా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డితో వరుస భేటీలు అవుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య భేటీ అయ్యారు. మంగళవారం ఉదయం సచివాలయంలో రేవంత్‌ను యాదయ్య కలిశారు. లోక్‌సభ ఎన్నికలకు ఈ వారంలో ఈసీ షెడ్యూల్ విడుదల చేయనుందనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో రేవంత్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే యాదవ్ భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీంతో త్వరలో యాదవ్ పార్టీ మారుతారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్‌ను కలవగా ఇప్పుడు మరో ఎమ్మెల్యే కలవడం గులాబీ వర్గాలను టెన్షన్ పెట్టిస్తుంది.

### చేవెళ్ల నుంచి హ్యాట్రిక్ ఎమ్మెల్యే

కాలె యాదయ్య చేవెళ్ల నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. 2018 ముందస్తు ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ నుంచి కేవలం 268 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. గతంలో కాంగ్రెస్‌లో పనిచేయడంతో ఆ పార్టీ నేతలతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కూడా ఉండటంతో తిరిగి హస్తం గూటికి చేరాలని యాదయ్య భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే రేవంత్‌ను కలిసినట్లు ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్‌తో యాదయ్య చెప్పినట్లు టాక్ నడుస్తోంది. అన్నీ అనుకూలిస్తే త్వరలో ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దల సమక్షంలో యాదయ్య కండువా కప్పుకునే అవకాశాముందని వార్తలొస్తున్నాయి.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గాలం


పార్లమెంట్ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణలో అధికారంలో ఉండటంతో రాష్ట్రంలోని మెజార్టీ ఎంపీ సీట్లను గెలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తుంది. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గాలం వేస్తోంది. కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఆ పార్టీలో చేరేందుకు నేతలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇటీవల రేవంత్‌ను కలవగా ఇప్పుడు యాదయ్య కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసపెట్టి రేవంత్‌ను కలుస్తుండటంతో.. పార్టీ మారేందుకేనని ప్రచారం జరుగుతోంది. కానీ సీఎంను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాత్రం బయటకు చెప్పడం లేదు. నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు కలుస్తున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెబుతూ వస్తున్నారు.

### ఎంపీలు బీజేపీ వైపు..

రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు చూస్తుండగా సిట్టింగ్ ఎంపీలు బీజేపీ వైపు చూస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు కాషాయ పార్టీలో చేరారు. నాగర్ కర్నూలు ఎంపీ రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కమల తీర్థం పుచ్చుకోగా ఇటీవల బీజేపీ ప్రకటించిన తొలి జాబితాలో బీబీ పాటిల్‌కు అదే నియోజకవర్గం నుంచి సీటు కన్ఫామ్ అయింది. నాగర్‌కర్నూల్ నుంచి రాములు కుమారుడు భరత్‌కు బీజేపీ సీటు కేటాయించింది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని కాంగ్రెస్, బీజేపీ పదే పదే పదే వ్యాఖ్యానిస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు వేరే దారి చూసుకుంటుండటంతో పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పరిస్థితి ఎలా ఉంటుందనే చర్చ నడుస్తోంది.

# కరీంనగర్‌లో త్రిముఖ పోటీ

## - గెలుపెవరిది?



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ ఉద్యమాల గడ్డ. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ఎంపీ పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవడం, ఆమరణ దీక్ష ఇక్కడి నుంచే మొదలు పెట్టడంతో కరీంనగర్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. తెలంగాణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన సమయంలో ఎంపీ లగడపాటి రాజగోపాల్ చేసిన దాడిలో గాయపడింది కూడా అప్పటి కరీంనగర్ ఎంపీ పొన్న ప్రభాకర్. ఇలా కరీంనగర్‌కు పోరాటాల గడ్డగా గుర్తింపు ఉంది. తెలంగాణ వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలోనూ కరీంనగర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. 2014లో ఇక్కడి నుంచి ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్ విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఈ సీటు బీజేపీ ఖాతాలోపడింది. బండి సంజయ్ ఘన విజయం సాధించారు. మరో రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి గెలుపు ఎవరిదో అని అంతా ఆసక్తిగా చూస్తున్నారు.

### అభ్యర్థుల ప్రకటన..

కరీంనగర్ ఎంపీ అభ్యర్థుల ప్రకటనలో బీజేపీ ముందు ఉంది. ఇక్కడి నుంచి సిట్టింగ్ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ మరోమారు బరిలో దిగనున్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి గతంలో పోటీ చేసిన బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఆ పార్టీ అధిష్టాన ఖరారు చేసింది. మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ మాత్రం బలమైన అభ్యర్థి కోసం వెతుకుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎను ఓడించిన కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లోనూ సత్తా చాటాలనుకుంటోంది. కానీ కరీంనగర్‌లో ఆ పార్టీకి సరైన అభ్యర్థి దొరకడం లేదు.

### ప్రవీణ్‌రెడ్డికి ఛాన్స్..

కరీంనగర్ ఎంపీగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, ముల్కనూరు సహకార సంఘం చైర్మన్ అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డికి టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సీటు కోసం వెలిచాల జగపతిరావు తనయుడు రాజేందర్‌రావు పోటీ పడుతున్నారు. కానీ, అధిష్టానం ప్రవీణ్‌రెడ్డివైపే మొగ్గు చూపుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ టికెట్ ప్రవీణ్‌రెడ్డికి కాకుండా కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆయన ఎంపీ లేదా ఎమ్మెల్సీ హామీ ఇచ్చింది. దీంతో ఎంపీ బరిలో దిగడం దాదాపు ఖాయమని తెలుస్తోంది.

### ముగ్గురూ ముగ్గురే..

ఇక కరీంనగర్ బరిలో దిగనున్న బండి సంజయ్, వినోద్‌కుమార్, ప్రవీణ్‌రెడ్డి ముగ్గురూ రాజకీయాల్లో సీనియర్ నాయకులే. వైఎస్సార్ హయాంలో ప్రవీణ్‌రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేశారు. ఇక వినోద్‌కుమార్ 2014లో ఎంపీగా పనిచేయగా, బండి సంజయ్ కూడా 2019లో గెలిచి ఎంపీగా ఉన్నారు. సంజయ్, వినోద్‌కు కరీనంగర్ జిల్లాపై మంచి పట్టు ఉంది. ప్రవీణ్‌రెడ్డికి మాత్రం హుజూరాబాద్, హుస్నాబాద్‌లో బలం ఉంది. కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి కలిసి వస్తుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండడం బీజేపీకి ప్లస్ పాయింట్. ఇక బీఆర్ఎస్‌కే కాస్త కష్టంగా ఉంది. అయినా గతంలో చేసిన అభివృద్ధి గెలిపిస్తుందన్న ధీమాతో ఉన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588